చొప్పదండి: భూపాల పట్నంలో ప్రచారం చేస్తున్నజడ్పీటీసీ సౌజన్య-వినయ్

చొప్పదండి: మహిళా రైతులను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సుంకెను గెలిపించండి

- చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రవిశంకర్‌కు మద్దతుగా పార్టీ నాయకులు, కార్యకర్తల ప్రచారం

గంగాధర: మధురానగర్‌లో వృద్ధులను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చొప్పదండి, నవంబర్ 24: చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని జడ్పీటీసీ మాచర్ల సౌజన్య-వినయ్‌కుమార్ కోరారు. మండలంలోని భూపాలపట్నం గ్రామంలో శుక్రవారం ఆమె బీఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్‌కు మద్దతుగా ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓటు అభ్యర్థించారు. అలాగే, చొప్పదండి పట్టణంలోని ఆరో వార్డులో కౌన్సిలర్ వడ్లూరి గంగరాజు ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటికీ వెళ్లి ఓటు అభ్యర్థించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఏలేటి లావణ్య, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు పాకాల నారాయణ, దండె కృష్ణ, మాజీ ఎంపీటీసీ వడ్లూరి శోభన్ బాబు, వార్డు అధ్యక్షుడు వడ్లూరి వెంకటస్వామి, ఎస్సీ సెల్ పట్టణ ఉపాధ్యక్షుడు వడ్లూరి శ్రీనివాస్, కొత్తూరి అంజయ్య, చిలుముల కనకయ్య, మాచర్ల జయంత్, నితీశ్, చిల్ల ఆంజనేయులు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చొప్పదండి, (రామడుగు) నవంబర్ 24: మండలంలోని గుండి, దేశరాజుపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవి శంకర్‌కు మద్దతుగా ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ వంచ మహేందర్ రెడ్డి, పెగడ శ్రీనివాస్, ఎల్కపల్లి లచ్చయ్య, దొబ్బల మధు, గాండ్ల తిరుపతి, ఊరడి శ్రీకాంత్, గజ్జల రాకేశ్, జిల్లెల లక్ష్మణ్, జిల్లెల శ్రీనివాస్, శ్రీనివాస్, వేముల శంకర్, సామల జనార్దన్, ఆకుల జగన్, దొబ్బల ప్రభాకర్, పిట్టల నర్సయ్య, అవుదరి నర్సయ్య, గుండి ప్రవీణ్, ముంజాల ప్రవీణ్, పైండ్ల శంకర్, మహేశ్, హైమద్, వసీం, సోహైల్, ముజ్జు, పారునంది కొమురయ్య, మచ్చ శ్రీను, రంగు అశోక్ గౌడ్, ఎదుల్ల లక్ష్మణ్ పాల్గొన్నారు.

మల్యాల, నవంబర్ 24: మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు మద్దతుగా ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జనగాం శ్రీనివాస్, జడ్పీటీసీ కొండపలుకుల రామ్మోహన్‌రావు, జడ్పీ కో ఆప్షన్ మెంబర్ సుభాన్, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు మిట్టపల్లి సుదర్శన్, ఆర్‌బీఎస్ అధ్యక్షుడు రాజేశ్వర్‌రెడ్డి, సహకార సంఘాల అధ్యక్షులు ముత్యాల రాంలింగారెడ్డి, అయిల్నేని సాగర్‌రావు, బోయినపల్లి మధుసూదన్‌రావు, ఏఎంసీ వైస్ చైర్మన్ ఆసం శివకుమార్, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

గంగాధర, నవంబర్ 24: మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, బీఆర్ఎస్ మ్యానిఫెస్టో అంశాలను వివరిస్తూ ఓటు అభ్యర్థించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్, బీజేపీలకు ఓటు వేస్తే తెలంగాణ రాష్ట్రం మళ్లీ 20 ఏండ్లు వెనక్కి వెళ్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చొప్పదండి: గుండిలో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గంగాధర: కాచిరెడ్డిపల్లిలో ప్రచారం చేస్తున్న సర్పంచ్ సాగర్

మల్కాపూర్‌లో ఎమ్మెల్యే రవిశంకర్‌కు మంగళ హారతి పట్టి నుదుట తిలకం దిద్దుతున్న మహిళలు

ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా

- కేసీఆర్ పాలనలో గ్రామాల్లో ప్రగతి కాంతులు
- చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్
- బోయినపల్లి మండలంలో ప్రచారం

బోయినపల్లి, నవంబర్ 24: ఈ ఎన్నికల్లో తనను ఆశీర్వదించి గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ హామీ ఇచ్చారు. బోయినపల్లి మండలం మల్కాపూర్, తడగొండ, అనంతపల్లి, దుండ్రపలి, కోరెం, బూరుగుపల్లి గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ పాలనలో గ్రామాలు ప్రగతి పథంలో ముందుకు సాగుతున్నాయని, అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని చెప్పారు. కాంగ్రెస్ బీజేపీ నాయకులు రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చేయాలని చూస్తున్నారని తెలిపారు. అరచేతిలో వైకుంఠం చూపించి అధికారంలోకి రావాలని చూస్తున్నాయని చెప్పారు. ప్రజలు వారి ఎత్తుగడలను తిప్పి కొట్టాలని కోరారు. ఈ ఎన్నికల్లో వచ్చిన అభ్యర్థులు స్థానికులు కాదని, ఈ ప్రాంతంపై వారికి అవగాహన లేదని చెప్పారు. బీజేపీ, కాంగ్రెస్ నాయకుల కుట్ర పూరిత మాటలు నమ్మి మోస పోవద్దని సూచించారు. మళ్లీ సీఎం కేసీఆర్‌కే పట్టం కడితేనే సంక్షేమ పథకాలు యథావిధిగా ఉంటాయని స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవిశంకర్‌కు గ్రామాల్లో డప్పు చప్పుళ్లు, ఒగ్గు డోలు కళాకారులు, మహిళల మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జోగినపల్లి రవీందర్‌రావు, జోగినపల్లి ప్రేమ్‌సాగర్‌రావు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ముదుగంటి సురేందర్‌రెడ్డి, ఉమ్మడి జిల్లా బీఆర్ఎస్ నాయకుడు చెన్నాడి అమిత్‌కుమార్, ఎంపీపీ వేణుగోపాల్, జడ్పీటీసీ ఉమ, సెస్ డైరెక్టర్ సుధాకర్, రైతుబంధు సమితి మండల కన్వీనర్ లచ్చిరెడ్డి, వైస్ ఎంపీపీ నాగయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కొండయ్య, సర్పంచులు నరేశ్, రమేశ్, సత్యనారాయణరెడ్డి, కరుణ, రాజ్యలక్ష్మి, లచ్చయ్య, ఎంపీటీసీలు మమత, వనజ, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలున్నారు.

కేటీఆర్ రోడ్ షోను విజయవంతం చేయాలి

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆగయ్య
- కొండూరితో కలిసి రూట్ మ్యాప్ పరిశీలన

వీర్నపల్లిలో రోడ్‌షో రూట్ మ్యాప్‌ను పరిశీలిస్తున్న తోట ఆగయ్య, నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి

వీర్నపల్లి, నవంబర్24: అభివృద్ధి ప్రదాత మంత్రి కేటీఆర్ ఈ నెల 26న సాయంత్రం వీర్నపల్లిలో నిర్వహించే రోడ్‌షోను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, మంత్రి పీఏ మహేందర్‌రెడ్డి స్థానిక నాయకులతో కలిసి రూట్ మ్యాప్, సభాస్థలిని పరిశీలించి మాట్లాడారు. ఈ నెల 30న జరిగే సిరిసిల్ల అసెంబ్లీ స్థానానికి బీఆర్ఎస్ నుంచి పోటీ చేస్తున్న కేటీఆర్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వీర్నపల్లి మండలానికి వస్తున్నట్లు పేర్కొన్నారు. అన్ని గ్రామాల ప్రజలు భారీ ఎత్తున తరలిరావాలని కోరారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి, సెస్ డైరెక్టర్ మాడ్గుల మల్లేశం, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు చాంద్‌పాషా, మండల కో ఆప్షన్ సభ్యుడు ఉస్మాన్, బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుగులోత్ సురేశ్‌నాయక్, గ్రామాధ్యక్షుడు కమటం నాగరాజు, సర్పంచ్ పాటి దినకర్, ఉప సర్పంచ్ బోయిని రవి ఉన్నారు

సివిల్ సప్లై హమాలీ కార్మికుల మద్దతు

బీఆర్ఎస్‌కు మద్దతు తెలుపుతున్న హమాలీ కార్మికులు

సిరిసిల్ల రూరల్, నవంబర్ 24: తంగళ్లపల్లి మండలం సారంపల్లి పరిధిలోని సివిల్ సప్లై గోదాంలో పనిచేస్తున్న కార్మికులు బీఆర్ఎస్‌కు తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. శుక్రవారం బీఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు వెంగళ శ్రీనివాస్ సమక్షంలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి మద్దతు తెలిపారు. ఇక్కడ కార్మిక సంఘం నాయకులు పుప్పాల రాజేశ్, రాగుల లింగయ్య, ఎల్లయ్య ఉన్నారు.

చేపల వేటకు వెళ్లి మహిళ మృతి

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 24: అల్మాస్‌పూర్‌లోని కాలూనాయక్ తండాకు చెందిన భూక్యా లక్ష్మి(38) తమ పొలం వద్ద చేపలవేటకు వెళ్లి మడుగులో కాలుజారి ఊపిరాడక మృతి చెందిననట్లు పోలీసులు తెలిపారు. లక్ష్మి భర్త నాజం 2010లోఆత్మహత్య చేసుకోగా నేడు ఆమె కూడా మృతి చెందడంతో కూతురు శ్రావణి, కొడుకు సాయి ఒంటరయ్యారు. పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

ఈవీఎంల కమిషనింగ్ జాగ్రత్తగా చేపట్టాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి
- ఎన్నికల సాధారణ పరిశీలకుడు జగదీశ్ సోన్‌కర్
- ఈవీఎంల కమిషనింగ్ పరిశీలన

కలెక్టరేట్, నవంబర్ 24: ఈ నెల 30న జరుగనున్న ఎన్నికల కోసం ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్‌జయంతి, ఎన్నికల సాధారణ పరిశీలకుడు డాక్టర్ జగదీశ్ సోన్‌కర్ ఆదేశించారు. శుక్రవారం సిరిసిల్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రెండో రోజు ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను వారు వేర్వేరుగా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు కమిషనింగ్ ప్రక్రియ ఎలాంటి పొరపాట్లు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. అంతకుముందు సిరిసిల్ల, వేములవాడ తహసీల్దార్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెలిసిటేషన్ సెంటర్లను పరిశీలించారు. పోస్టల్ బ్యాలెట్ కోసం ఇదివరకే దరఖాస్తు చేసుకున్న ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది అందరూ ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలని చెప్పారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సజావుగా జరిగేందుకు సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఇక్కడ ఎన్నికల వ్యయ పరిశీలకులు మణిగండసామి, ఎన్నికల పోలీసు పరిశీలకులు వినీత సాహు, ఎస్పీ అఖిల్‌మహాజన్, రిటర్నింగ్ అధికారులు ఆనంద్‌కుమార్, మధుసూదన్ తదితరులు ఉన్నారు.

కంట్రోల్ యూనిట్ల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ పూర్తి

కలెక్టరేట్, నవంబర్ 24: అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో భాగంగా రిజర్వ్‌లో ఉన్న కంట్రోల్ యూనిట్ల మొదటి సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ పూర్తి చేశామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ భీమ్యానాయక్‌తో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో రిజర్వ్ కంట్రోల్ యూనిట్ల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టారు. ర్యాండమైజేషన్ హార్డ్ , సాఫ్ట్ కాపీలు రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించారు. కలెక్టరేట్ పరిపాలనాధికారి రామ్‌రెడ్డి, ఈడీఎం శ్రీనివాస్, కలెక్టరేట్ పర్యవేక్షకుడు శ్రీకాంత్, డీటీ రెహమాన్ పాషా, నాయకులు పాల్గొన్నారు.